# మనుష్య కుమారుడు

యూదు లేఖనాల్లో (పాతనిబంధనలో) మనుష్యకుమారుడు అంటే నరుడే, యెహెజ్కేలు గ్రంథంలో ప్రవక్తను యెహోవా సుమారు వందసార్లు వరపుత్రుడు అవడంలో యిది స్పష్ట మౌతుంది. ప్రవక్త కేవలం వరుడేనని అతను లోకంలో దేవుని అధికారాన్ని ఆయన ఉద్దేశాన్ని అంగీకరించక తప్పదని యెహోవా యెహెజ్కేలుకు గుర్తు చేస్తున్నాడు.

స్వల్ప విభేదంతో దానియేలు ప్రవక్త కూడ ఈ భావాన్నే వెలిబుచ్చాడు. ఆకాశ మేఘారూఢుడై వస్తున్న మనుష్యకుమారుని పోలిన వ్యక్తిని (దానియేలు 7:13) చూశానని దానియేలు చెబుతున్నాడు. యిక్కడ మనుష్య కుమారుడు అంటే భూమిని భూనివాసులను పరిపాలించడానికి దేవుడు ఏర్పరుచుకున్న రక్షకుడు. ఈ మనుష్య కుమారుని లాగానే, దేవుని అభిషిక్తునిగా యేసు కూడ వచ్చాడు.

సువార్తలో యేసు తాను మనుష్య కుమారుడని చెప్పుకున్నాడు. అప్పుడప్పుడూ తన మానవ స్వభావాన్ని ఉద్దేశించి గానీ (మత్తయి 8:20) లేక పాప క్షమాపణ అనుగ్రహించడానికి తాను శ్రమపడి మరణించవలసి వుంది గనుక (మార్కు 8:31:9:31:10:45) యేసు తన గురించి ఈ మాటనే చెప్పాడు. దేవుని ప్రజలు ఒకచోట సమకూడి దేవుని రాజ్యం (పాలన) ఏర్పడబోయే భవిష్యత్‌కాలపు సంఘటనను సూచించడానికి కూడ ఆయన ఈ మాటను వాడి వుండవచ్చు (మార్కు 8:38-9:1). సర్వశక్తివంతుడైన దేవుని కుడి పార్శ్వాన కూర్చున్న మనుష్యకుమారణ్ణి ప్రజలు చూస్తారు (మార్కు 14:62). ప్రభావంతోనూ మహిమతోను తిరిగి వచ్చే ఆయనను ప్రజలు చూశారు (మత్తయి 24:30). సువార్తల్లో కనిపించే ఈ వాక్య భాగాల ఆధారంగా దానియేలు వెలిబుచ్చిన భావాన్నే రచయిత యేసు కుపయోగించాడని కొందరు పండితుల అభిప్రాయం. మనుష్య కుమారుణ్ణి జనులు బహిరంగంగా అంగీకరించాలి (మార్కు 8:27): మత్తయి 16:13). దేవుని ప్రజలను పున:సృష్టి గావించడానికి సర్వసృష్టిని దేవుని అధికారం క్రిందకు తీసుకురావడానికి దేవుడు పంపిన వ్యక్తి మనుష్యకుమారుడని విశ్వసించినవారే దేవుని కుటుంబంలో పాలి భాగస్థులు కాగలరు. వారి నుంచి పనులకు కూడ వారికి ప్రతిఫలం లభిస్తుంది (మత్తయి 16:27,28)..